01ATP14F_01ATP14F.qxd 14-02-2024 PM 11:09 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 15 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

నిధులు కేంద్రానివి.. ప్రచారం, స్టిక్కర్లు జగన్‌వి..!

-తన సొంత నియోజకవర్గం పులివేందుకు కూడా ఒంటరిగా వెళ్లలేని అభద్రతా భావంలో జగన్
-ఇంటి నుంచి 10 కిలోమీటర్ల లోపువుండే సచివాలయానికి హెలికాప్టర్‌లో వెళ్లే సీయం ఇయనొక్కరే
-1956 నుంచి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీలు సీమకు నీళ్లిచ్చే ప్రయత్నం చేయలేదు
-ఎన్నికలొస్తున్నాయని నిరుద్యోగులను మభ్యపెట్టడానికే కేవలం 6వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్
-ఉరవకొండ నిర్వహించిన బహిరంగ సభలో బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్
-సాధారణ తుఫాన్‌తో విధ్వంసం, మోదీ, కాషాయ తుపాన్ వస్తేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్

భారీ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు, ఇంద్రావతి సురేంద్ర మద్దతుదారులు

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో అమలు జరుగుతున్న ప్రతి పథకానికి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటున్నారని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ విమర్శించారు. ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామానికి చెందిన వాల్మీకి యువజన సంఘం అధ్యక్షులు సురేంద్ర

ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్, ఇతర నాయకులు

బీజేపీలో చేరుతున్న సందర్భంగా బుధవారం ఉరవకొండ పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ ఆవరణంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వై.సత్యకుమార్ మాట్లాడుతూ జగన్ ప్రజలకు నిజంగా మేలు చేసివుంటే ప్రజల్లో ఎందుకు తిరగడంలేదని ప్రశ్నించారు. తన సొంత నియోజకవర్గం పులివేందులకు కూడా ఒక్కడే వెళ్లలేని అభద్రతా భావంలో ఆయన ఉన్నారని అందుకే ప్రొద్దుటూరు, కడప, రాజంపేట, జమ్ములమడుగు, కమలాపురం నుండి 2వేల మంది పోలీసుల మధ్యలో ఇంటికి పోయివస్తున్నాడన్నారు. తాడేపల్లిలోని తన ఇంటి నుండి 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలోగల సచివాలయానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లే ముఖ్యమంత్రి బహుష దేశంలో ఈయనొక్కరేనని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలకు ముందు జగన్ పాదయాత్ర చేసే సమయంలో ప్రజల బుగ్గలు, తల నిమిరి ముద్దులు పెట్టి ఇప్పుడు గుద్దులు గుద్దుతూ ఎక్కడా ప్రజల్లో కనిపించడం లేదన్నారు. ఒకవేల వచ్చినా పరదాలు, బారీకేడ్లు చాటున పోలీసు భద్రతా వలయంతో వస్తున్నాడని ఆయన ఆత్మనూన్యత భావంతో ఉన్నారని విమర్శించారు. ప్రజలకిచ్చిన ఒక్క హామీను నెరవేర్చలేదని ప్రజలకు మోహం చూపించలేని నేపథ్యంలో ప్రజలు ప్రశ్నిస్తారని జగన్ భయపడుతున్నారన్నారు. ప్రజలకు మేలు చేసివుంటే ప్రజల మధ్యలోకి వెళ్లాలంటే భయం ఎందుకని ప్రశ్నించారు. నిజంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి ఉంటే ఇప్పుడెందుకు ముద్దులు పెట్టడంలేదని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పడానికి వైసీపీ నాయకులు ముందుకొస్తే ఊరి పోలిమేర దాక తరిమి తరిమి కొట్టాలన్నారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పిన జగన్ గడిచిన దాదాపు ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలిచ్చారని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాడని నోటిఫికేషన్ వస్తే డీఎస్సీ జరుగదని జగన్ ఇంటికి పోవడం ఖాయమన్నారు. తాను ఏమి చేసినా, ఏమి చెప్పినా జనాలు గొర్రెల్లాగా ఊకొడుతారని జగన్ అనుకొంటున్నారని విమర్శించారు. 1956లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగా ఇప్పటి వరకు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలే ఇన్ని సంవత్సరాలు పాలించాయని వారు కరువు పీడిత అనంతపురం జిల్లాకు, ఉరవకొండకు నీళ్లివ్వాలన్న ప్రయత్నం చేయలేదని విమర్శించారు. తుఫాను వస్తే ఆ ప్రాంతం నష్టపోతుందని అదే కాషాయ, నరేంద్ర మోడీ తూఫాను వస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉరవకొండ ప్రాంతానికి కాషాయ తుపాన్ వస్తే కరిబసవస్వామి ఆశీస్సులతో ఉరవకొండ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశమంతా మోడీ గాలి వీస్తోందని పేదరికంలో పుట్టి పెరిగిన మోడీ పేదల కష్టాలు, కడగండ్లు తీర్చుతున్నాడన్నారు. అందుకే ఆయన్ను రెండు పర్యాయాలు ప్రజలు ప్రధానిని చేశారని వై.సత్యకుమార్ అన్నారు.

దేశవ్యాప్తంగా 4 కోట్ల పక్కా ఇళ్ళు నిర్మిస్తున్న ఘనత మోడీదే:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల పక్కా ఇళ్ళ నిర్మాణం చేపడితే అందులో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ అన్నారు. ఒక్క అనంతపురం జిల్లాకు 1.15 లక్షల ఇళ్ళు ఇస్తే జగన్ ప్రభుత్వం ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి చేయలేదన్నారు. గడిచిన పదేళ్ళలో ఉరవకొండ నియోజకవర్గానికి 10,648 ఇళ్ళు ఇస్తే 5వేల ఇళ్ళ నిర్మాణం మాత్రమే జరిగిందన్నారు. హైదరాబాద్, తాడేపల్లి, విశాఖలో భూతల స్వర్గాలను తలపించే ఇళ్ళు, బంగళాలు నిర్మించుకున్న జగన్‌కు పేదల 300 గజాల ఇళ్ళు నిర్మించడానికి మనసు రావడంలేదని విమర్శించారు. మోడీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం స్టాండప్, స్టార్టప్, స్కిల్, డిజిటల్, మేక్ ఇండియా లాంటి పథకాలు తీసుకొచ్చారన్నారు. కేంద్రం 50శాతం రాయితీతో రైతులకు యంత్ర పరికరాలు ఇస్తుంటే రైతులకు ఒక్కటంటే ఒక్కటీ ఇవ్వలేదన్నారు. లక్షల కోట్లు సంపాధించిన జగన్ ఇడుపులపాయలో 600 ఎకరాల్లో అన్ని రాయితీలో తీసుకొని పంటలు వేసుకున్నాడని ఎద్దేవా చేశారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని మోడీ ప్రభుత్వం 90శాతం రాయితీతో 2,500 కోట్ల రూపాయల సూక్ష్మ సేద్యం పరికరాలు ఇస్తే రైతులకు కేవలం 250 కోట్లు మాత్రమే జగన్ ఇచ్చాడన్నారు. ఉపాధి నిధులను దారి మళ్లించి రైతు భరోసా కేంద్రాలకు ఇచ్చిన జగన్ రైతులకు కేంద్రం ఇచ్చిన ఎరువులు కూడా వారికి సరిగ్గా ఇవ్వలేదని వై.సత్యకుమార్ విమర్శించారు.

బైపాస్ నుండి భారీ ఆటో, బైక్ ర్యాలీ, గజమాలతో సత్కారం:

బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ ఉరవకొండ పర్యటన సందర్భంగా ఇంద్రావతి సురేంద్ర ఆధ్వర్యంలో పట్టణ బైపాస్ రామలమ్మ గుడివద్ద నుండి వందలాది ఆటోలు, ద్విచక్రవాహనాలతో దప్పు వాయిద్యాల నడుమ భారీ ప్రదర్శన జరిగింది. స్థానిక క్లాక్‌టవర్ కూడళిలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం క్రేన్ సాయంతో వై.సత్యకుమార్‌ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. వై.సత్యకుమార్ రాక సందర్భంగా పట్టణం కాషాయ బయంగా మారింది. రాములమ్మ గుడి మొదలు క్లాక్‌టవర్ వరకు ఇంద్రావతి సురేంద్ర పేరుతో భారీ స్వాగత ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలిసాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు లలిత్‌కుమార్, నియోజకవర్గ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మాదినేని లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్ చౌదరి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు బోయ గోవిందు, కిసాన్ మోర్చ జిల్లా కార్యదరి శ్ర టి.సిద్దప్ప, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం చేనేతలకు టిడిపి అండగా ఉంటుంది

- చేనేతలంటే జగన్‌కి చిన్న చూపు : పంచుమర్తి అనురాధ

నారా భువనేశ్వరి

రాట్నం తిప్పుతున్న నారా భువనేశ్వరి, చీరలను బహుమతిగా అందజేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్

ధర్మవరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ధర్మవరం చేనేతలు, తమ చేతులతో చేసే వస్త్రాలను ప్రమోట్ చేసి చేనేతలకు చేయూతనందిస్తానని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె ధర్మవరం నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు. ముందుగా సంజీవపురం గ్రామంలో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక చనిపోయిన కార్యకర్త చక్కీరప్ప కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో ధైర్యంగా ఓరాడిన కార్యకర్తలు, ఆవేదనతో చనిపోయిన కార్యకర్తలు నుంచి నిజం గెలవాలి కార్యక్రమం పుట్టిందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెద్ద ఎత్తున చేనేత మహిళలు పాల్గొన్నారు. వరల్డ్ బుక్ రికార్డు స్థాయికి ధర్మవరం పట్టు వస్త్రాలు వెళ్లడం ఏపికి గర్వకారణమని భువనేశ్వరి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా దర్మవరం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా ధర్మవరం పట్టణంలోని రాఘవేంద్రస్వామి కళ్యాణ మండలంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేనేత మహిళలతో బుధవారం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. చేనేతలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో చేనేత మహిళలు చేనేత పరిశ్రమలో వాడే పరికరాలు, ముడి పదార్థాలను భువనేశ్వరికి చూపించారు. వాటి ద్వారా వస్త్రాలను ఎలా తయారు చేస్తారో భువనేశ్వరికి వివరించారు.

చేనేతలంటే జగన్‌కి చిన్న చూపు : పంచమర్తి అనురాధ

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్థాపానికి గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని బ్యాంకు అకౌంట్‌లో వేసి సరిపెట్టే మార్గం ఉన్నా.. నేరుగా కార్యకర్తల ఇళ్లకే వచ్చి వారిని భువనేశ్వరి పరామర్శిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తాత రాజారెడ్డి చేనేతలను చంపిన విషయాన్ని రాష్ట్రం నేటికీ మర్చి పోలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను నడిరోడ్డుమీద గొంతుకోసి చంపేశారని, నేతన్న నేస్తం పథకాన్ని అరకొరగా అందిస్తూ చేనేతలకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి ప్రత్యేకంగా చేనేత కుటుంబాలతో మాట్లాడుతూ.. ధర్మవరం చేనేత చీరలకు 125 సంవత్సరాల చరిత్ర ఉంది. ధర్మవరంలో తయారు చేసే రక్షాబంధన్ చీర గురించి నాకు తెలుసు, సంపంగి చీర, పుష్పవల్లి, రంగవల్లి పట్టు చీరల గురించి నాకు తెలుసు. ధర్మవరం గొప్పదనం గురించి తెలియజేయడానికి పద్మవర్షికి పట్టుచీర ఒక్కటి చాలు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి మొదటి నుంచి కృషి చేస్తున్న పార్టీ టిడిపి అన్నారు. సగం ధరకే చేనేత వస్త్రాలు తెచ్చి చేనేత రంగానికి ఊతమిచ్చిన ఘనత నా తండ్రి నందమూరి తారకరామారావుకే దక్కుతుంది అన్నారు. చంద్రబాబు పాలనలో చేనేతలకు గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.50 వేలు వరకు సబ్సిడిలు అందించి ఆదుకున్నారు. నూలు మీద సబ్సిడి 10 శాతం, నుంచి 40 శాతానికి పెంచిన వ్యక్తి చంద్రబాబు చేనేతలకు పనులు లేని సమయంలో భృతి ఇచ్చి ఆదుకున్న వ్యక్తి చంద్రబాబు అని వివరించారు. 50 ఏళ్ల నిండిన చేనేతలకు ప్రతి నెల పెన్షన్ ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే చేనేతలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గతంలో చేనేతలకు చంద్రబాబు అందించిన పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. చేనేతలకు ఇప్పటికే చంద్రబాబు కొన్ని హామీలు ఇచ్చారన్నారు. మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు. మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నారు. ముడిసరుకు కొనుగోలుకు రాయితీలతో పాటు రుణాలు మంజూరు చేస్తామని చంద్రబాబు మీకు హామీ ఇచ్చారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు అయ్యేలా చూస్తామని, కేంద్రం ఒప్పుకోకపోతే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. చేనేతలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్లను నిర్మిస్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేతల కుటుంబాలకు రూ.10లక్షలు పరిహారం అందిస్తారు. చేనేత పరిశ్రమలో మహిళల భాగస్వామ్యం చాలా అవసరం. వాళ్ల సహకారం లేకపోతే చేనేత పరిశ్రమ రాణించడం కష్టం. చేనేతలంతా ధైర్యంగా ఉండండి. మీకు మంచి రోజులు రాబోతున్నాయి అని ఆమె వెళ్లడించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు తెలియజేశారు.

అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్న వైసీపీకి అండగా నిలబడండి

- అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

కమ్యునిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత

మైనార్టీ మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నగరంలో అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి మరోమారు అండగా నిలవాల్సిన అవసరం, బాధ్యత ప్రజలపైన ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 42వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో బుధవారం ఉదయం నగరంలోని 50వ డివిజన్‌లో డ్వాక్రా మహిళల కమ్యునిటీ హాల్‌ప్రారంభ కార్యక్రమంలో సాయంత్రం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసీపీ 56 నెలల పాలనలో నగరంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికీ అర్హతప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్ వంటి విపత్తుఎదురైనా ఇచ్చిన ప్రతిహామీనీ అమలు చేశారన్నారు. వైసీపీ పాలనలో చేసిన అప్పులు నేరుగా ప్రజల ఖాతాల్లో చేరాయని, చంద్రబాబునాయుడు చేసిన అప్పులు టిడిపి నేతల బినామీల ఖాతాల్లోకి చేరాయని పేర్కొన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, మీకు మేలు చేసిన వైకాపాకు ఓటు వేసి మరో ఐదేళ్లు అభివృద్ధి సంక్షేమం కొనసాగేలా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి కార్పోరేటర్లు శేఖర్‌బాబు, రహంతుల్లా, సైఫుల్లా బేగ్, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు,లతోపాటు పలువురు నేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి లక్ష్యం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

మహిళలకు చెక్కు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద స్వయం సహాయక సంఘాల మహిళలకు చేయూత నందించే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఉన్న రూ.27,600 కోట్ల అప్పును మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామి మేరకు మహిళల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు చేయూత నిచ్చె విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. 4వ విడతగా పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలకు చెందిన 2363 మహిళా సంఘాలలోని 23,311మంది మహిళల ఖాతాలలోకి రూ.18.52 కోట్లు మంజూరు అయ్యిందన్నారు. ఒక్కొక్క మహిళకు 15000 చొప్పున నాలుగు విడతల్లో అందించారన్నారు. అమ్మఒడి, ఆసరా, విద్యాకానుక, చేయూత తదితర ఎన్నో పథకాలు మహిళల కోసం ప్రవేశ పెట్టడం జరిగిందని, నియోజకవర్గంలో 750 కోట్లతో నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద 26వేల ఇళ్ళు నిర్మిస్తున్నామని, 864 కోట్లతో 193 చెరువులకు సాగునీరు అందించే పనులు జరుగుతన్నాయని, 1800 కోట్లతో జాతీయ రహదారులు నిర్మితమౌతున్నాయని, రాబోయేకాలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా రాష్ట్రంలో మరో 13 జిల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు అందరికీ అనువుగా ఉండే పుట్టపర్తిని కేంద్రంగా చేసుకొని, స్వర్గీయ ఆర్.వి.జానకీ రామయ్య చిరకాల కోరిక అయిన శ్రీ సత్యసాయి జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబు, ఇతర పార్టీలు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయన్నారు. ప్రజలు ఎవరి హయాంలో మేలు జరిగిందో ఆలోచించి రానున్న ఎన్నికల్లో వైసీసిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్‌లు లక్ష్మీనారాయణరెడ్డి, తిప్పన్న, పుడా చైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, రాష్ట్ర మహిళ కార్యదర్శి సాయిలీలా రెడ్డి, జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు కృష్ణమ్మ, కౌన్సిలర్స్ సాయిగీత, సూర్యగౌడ్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఏకశిల హనుమాన్ విగ్రహ ప్రాణప్రతిష్ఠ

- తరలివచ్చిన వేలాది మంది భక్తులు

పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు

పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారి 27 అడుగుల ఏకశిల శ్రీఆంజనేయస్వామి విగ్రహం ప్రాణప్రతిష్ఠ వేడుకలు బుధవారం హిందూపురంలో అత్యంత వైభవంగా జరిగాయి. మేళాపురం శ్రీఆంజనేయస్వామి దేవాలయం మాన్యం ప్రాంగణంలో వేద పండితులు ఆగమొక్తంగా విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శ్రీమహాగణపతి, శ్రీఆంజనేయస్వామి విగ్రహాల ప్రాణప్రతిష్ఠ భారీ విగ్రహానికి మహా కుంభాభిషేకం కన్నుల పండువగా జరిగింది. వేలాది మంది భక్తులు తరలివచ్చి కలియుగ ప్రత్యేక్ష దైవం హనుమాన్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈడిగ నారాయణస్వామి, యు.వెంకటేష్, చౌడేష్, ప్రభాకర్, ప్రియాగంగాధర్, నంజప్ప, నాగరాజు, జి.వెంకటేషులు, నాగేంద్రప్ప, అశ్వర్థనారాయణరెడ్డి, కౌన్సిలర్ శివకుమార్, మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు. కాగా రాజకీయ పార్టీ నాయకులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సిసి వెంకటరాముడు, వైసిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ జయప్ప, తదితరులు, టిడిపి నుండి ఎమ్మెల్యే కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, కౌన్సిలర్ రమేష్, వడ్డే అంజనప్ప, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీమనోహర్, బిజెపి నాయకులు చలపతి పాల్గొన్నారు.

రోజురోజుకు పెరుగుతున్న వైసిపి నుండి టిడిపిలోకి వలసలు

-మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పార్టీలోకి చేరిన వారితో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గంలో రోజురోజుకు వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు భారీగా పెరుగుతున్నట్లు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని తెదేపా ఆర్యాలయంలో కొత్తచెరువు మండలం మైలేపల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాల వారు నియోజకవర్గఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పల్లె వారికి తెదేపా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారిని అన్ని విధాల ఆదుకుంటామని, బిసి, ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికి తెదేపా పెద్దపీట వేసిందన్నారు. చట్టసభల్లో వారికి అన్ని విధాలు అవకాశాలు కల్పించిందని, వైసిపి ప్రభుత్వ ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినాఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించి పాత, కొత్త అనే బేధాలు లేకుండా ఆదరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాలక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ ఒలిపి శ్రీనివసాఉలు, సామకోటి ఆదినారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రథోత్సవంలో అన్నదానంకు విరాళం....

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

విరాళం అందిస్తున్న కాపు కుటుంబం...

మండల పరిధిలోని కల్యం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి 34వ రథోత్సవం సందర్భంగా స్వామివారి రథోత్సవంలో మూడు రోజులకు సరిపడ అన్నదానంకు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆయన సతీమణి కాపు భారతి, కుమారుడు కాపు ప్రవీణ్‌లు బుధవారం విరాళం అందించారు. ఈసందర్భంగా వారు గ్రామానికిచేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలకు అన్నదానం చేసేందుకు సరిపడ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగన్న, కల్యం సురేష్, నాగరాజు,జయరాములు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ దంపతుల్లా వర్ధిల్లండి... బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న బండి క్రిష్టప్ప...

గృహ ప్రవేశంలో దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న బండి

మాంగల్యంతంతునానేన అంటూ వేద పండితుల మంత్రోచ్చారణతో మూడుముళ్ల బంధంతో ఒక్కటైనా మీ దాంపత్య జీవితం అందరికి ఆదర్శం కావాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన బుధవారం ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, మిత్రులతో కలిసి చిగులగురికి పద్మావతి, వన్నూరుస్వామి వారి ఆహ్వానం మేరకు బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామంలో రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను గోవర్ధన్-శిరీషలను ఆశీర్వదించారు. అనంతరం బండమీద శివమ్మ సన్నప్పయ్య వారి ఆహ్వానం మేరకు ఎన్.గుండ్లపల్లిలో మంజునాథస్వామి కళ్యాణ మండపంలో జరిగిన అంజలి-అశోక్‌కుమార్‌ల పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రాయదుర్గం మండలం 74ఉడేగోళం మద్దానేశ్వరస్వామి కళ్యాణమండపంలో జరిగిన పూజారిజయలక్ష్మి-శివప్రసాద్ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు ఫృద్వీరాజ్-వివి.శ్రీజ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఆర్ఎంపి వైద్యులు శ్రీరామరెడ్డి దంపతులు ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్వహించిన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని డాక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యుడు ఆజయ్‌టైలర్ రఘు, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బండి జయరాముడు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్‌లు ఉన్నారు.

అమిలినేని కుమారుడు ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా అమిలినేని సురేంద్ర బాబును ప్రకటించడంతో ఈ సందర్భంగా శీబావి గ్రామంలో ఉన్న ఆంజినేయస్వామి ఆలయంలో ఆయన కుమారు డు యశ్వంత్‌చౌదరి ప్రత్యే క పూజలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సురేంద్రబాబు కుటుంబ సభ్యులకు టిడిపి నేత రమేష్, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

సంక్షేమ పథకాల పాంప్లెట్ల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని బాల వెంకటాపురం గ్రామంలో వైసీపీ సమన్వయ కర్త ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున పాంప్లెట్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నూతన వధువరులతో టిడిపి నేతలు

కళ్యాణదుర్గంకి చెందిన పుదుగోసుల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు శ్రీ సాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన కుమార్తె హారిక వెడ్స్ కిరణ్‌కుమార్‌ల వివాహానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, గడ్డం రామాంజినేయులు పాల్గొన్నారు.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జికె కృష్ణమూర్తి అల్లుడు అపోలో టైర్ షాప్ ప్రొప్రైటర్ వీరేష్

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం కేంద్రంలో జీకె అల్లుడు అపోలో టైర్స్ షాప్ ఓనర్ వీరేష్ మాట్లాడుతూ.. వార్త దినపత్రిక అనేక సంవత్సరాల నుంచి మామామ జికెకృష్ణ అనే కనియోజకవర్గ సంక్షేమాల గురించి మంచితనం గురించి ప్రతి కుల మత జాతి ప్రాంతము బేధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ఏ పార్టికి సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు గూర్చి ప్రతి పార్టీ గురించి ఉన్నది ఉన్నట్టు రాసేపత్రిక వార్త దినపత్రిక అని ఎలాటి విషయమైనా ప్రజలకు అధికారులకు మధ్యవర్తిగా వార్త దినపత్రిక అందుబాటులో ఉంటుందని మా మామ జికె కృష్ణమూర్తి ప్రతి ఒక్కరి ప్రతి ఊరికి సంబంధించిన సమస్యలు వచ్చిన నేను ప్రతి దేవస్థానాలు గురించి అయితే ఏమి అనేక లక్షల కోట్లు దుర్గం నియోజకవర్గం ప్రజలకు సమస్యలు తీరుస్తూ నాని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా యొక్కకు రండి నాచేతనైనంత సహాయంచేస్తారని జికెకృష్ణమూర్తి ఎన్నోసార్లు దుర్గం నియోజకవర్గ ప్రజల దగ్గర మాట్లాడడం దగ్గరుండి చూశాను. నా ద్వారా అనేకులకు కావలసినవన్నీఇప్పించడం డబ్బులుసహాయం చేయించడం నాకెంతో గర్వకారణంగాఉంది. జికెకృష్ణమూర్తి ఎన్నోసార్లు దుర్గం నియోజకవర్గ ప్రజల దగ్గర మాట్లాడడం దగ్గరుండి చూశాను. నా ద్వారా అనేకులకు కావాల్సినవన్నీ ఇప్పించడం డబ్బులు సహాయం చేయించడం నాకెంతో గర్వకారణంగా ఉంది. జికె కృష్ణమూర్తి మామ ఇంకా ఇలాంటి సంక్షేమ పథకాలు దుర్గం నియోజకవర్గ ప్రజలకు చేయాలని మనసారా కోరుకుంటూ జీకె కృష్ణమూర్తి అల్లుడైనందుకు నాకు గర్వంగా ఉందని చెప్పడం జరిగింది.

రైతుల నడ్డివిరిచిన జగన్ ప్రభుత్వంను గద్దెదింపుదాం -ఉన్నం హనుమంతరాయచౌదరి

బ్రహ్మసముద్రం పిబ్రవరి 14 ప్రభాతవార్త,

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతుల నడ్డివిరిచిన జగన్ ప్రభుత్వంను 2024 ఎన్నికల్లో గద్దెదింపుదాం అని తెదేపా ఉపాధ్యక్షుడు, మాజి ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయ చౌదరి అన్నారు. మండలంలోని బుడిమేపల్లి గ్రామంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఉన్న కుటుంభ సభ్యులు పాల్గొన్న కార్యక్రమంలో ఉన్నం ప్యామిలీకి తెదేపా నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం యువనాయకుడు ఉన్నం మారుతీచౌదరి భార్య ఉన్నం వరలక్ష్మి ప్రజల ఇంటివద్దకువెళ్ళి బాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి బాబు నాయకత్వంకు జగన్ నాయకత్వంకు ఉన్న తేడాను ప్రజలకు వివరించి తుదేపా ప్రభుత్వం రైతులను అర్థికంగా ఎదగకుండా అప్పుల ఊభిలో కూరుకునిపోఏలా చేశాడని ప్రజలకు వివరించి అడపడుచులకు చీరలు పంపిణీ చేశారు ప్రజలకు రైతులకు న్యాయం చేయని వైసీపి ప్రభుత్వంకు 2024 ఎన్నికల్లో గద్దెదించి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సుభాన్, రాజశేఖర్‌గౌడ,విరుపాక్షిరెడ్డి, తిమ్మప్పచౌదరి, దండు సత్యనారాయణ, హనుమంతప్ప,ముప్పలకుంట చిత్తప్ప,సందీప్, నాగిరెడ్డి,బసవేశ్వరగౌడ, లింగన్న, రామదాసు,మోహన్, మారుతి,తదితరుల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్‌వెస్ట్‌మెంట్ ప్లానింగ్ లీగల్ ఇష్యూస్ అంశంపై అవగాహన

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇన్‌వెస్ట్‌మెంట్ ప్లానింగ్ లీగల్ ఇష్యూస్ అనే అంశంపై శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగం హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ (హెచ్ఓడి) ప్రొఫెసర్ ఎం.శ్రీరాములు, ఆర్ట్స్ విద్యార్థులకు పెట్టుబడి ఏ విధంగా పెట్టాలి, ఎటువంటి అంశాలలో సురక్షితంగా ఉండే విధంగా స్థిర పెట్టుబడులను పెట్టాలి. న్యాయ వివాదాలు తలెత్తకుండా, మనకు నష్టం కలిగించకుండా ఉండే వాటిపై పెట్టుబడులు పెట్టాలి, వీటిపై న్యాయ సందేహాలను వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.జయరామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సురక్షిత పెట్టుబడులను ఏ విధంగా పెట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎంవి.శేషయ్య, డాక్టర్ కె.శ్రీధర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పని అడిగిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించండి-ఏపిడి రమేష్‌నాయక్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 14 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపిడి

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపిడి రమేష్‌నాయక్ ఉపాధి సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ పని కావాలని అడిగిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలని అన్నారు.ఉపాదిహామి పనులలో అవకతవకలు జరగకుండా పారదృకంగా ఉపాది కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ దాసానాయక్,ఏపిఓ అవినాష్,జేయి జయప్రకాష్,టీఏలు,ఎఫ్‌లు పాల్గొన్నారు.

విద్యా మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం

రాయదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

చిన్నారులకు అక్షరాభ్యాస చేస్తున్న దృశ్యం

మాఘ శుద్ధ పంచమి శ్రీ సరస్వతి మాత ఆవిర్భవించిన పర్వదినం సందర్భంగా స్థానిక పాఠశాల అధ్యక్షులు పొరాళ్ల ధనార్జున, పాఠశాల ప్రధానాచార్యులు రాజేశ్వరీ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో యజ్ఞ కార్యక్రమం చేపట్టిన 90మంది చిన్నారులకు స్థానిక స్వాముల ద్వారా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఓవ నమశివాయ సిద్ధం నంఃఅని అక్షర స్వీకారం చేయించారు. చిన్నారుల నాలుకపై బాసర నుండి తెచ్చిన శ్రీ గంధముతో బీజాక్షరాలు వాసి చిన్నారులను ఆశీర్వదించారు. పాఠశాల సమితి కార్యదర్శి సోమ నీలకంఠ, వసంత పంచమి విశిష్టత గురించి క్షుణంగా వివరించారు. షో దశ సంస్కారాలలో అక్షరాభ్యాసము ఒకటి అని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి తుకారం, కోశాదికారి సాంబమూర్తి, విద్వత్ సమితి సభ్యులు గంగాధర్, నాగబూషణ్ ఆచార్యులు, చంద్రకళ, చిదానంద సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ పై అవగాహన...

రాయదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న అధికారులు...

పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం వాహనం డ్రైవర్లకు మరియు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రవాణా అధికారి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించకుండా, ఇతరవాహన చోదకులు సీట్‌బెల్ట్ ప్రమాదానికి గురి అవ్వడం కానీ వీరే ప్రమాదకారకులు అవ్వడం గానీ జరిగినట్లయితే వారికి ఇన్సూరెన్స్ వాలిడిటి ఉన్నా వారికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆటోలలో ఎక్కువ ప్రయాణికుల్ని ఎక్కించుకొని నడపరాదని, ఇతరవాణిజ్య వాహనాలలో ఓవర్‌లోడ్ వేసుకొని ప్రమాదానికి గురవ్వడం, ప్రమాదాలుచేయడం చేసినట్లయితే, వాహనమునకు సంబందించిన పత్రాలు డ్రైవింగ్‌లైసెన్స్, ఇన్సురెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్, ట్యాక్స్, పర్మిట్ లేకపోవడం రాంగ్ రూట్‌లో ప్రయాణించడం చేసినట్లయితే వారికి ఎటువంటిఇన్సూరెన్సు క్లెయిమ్‌వర్తించదన్నారు. కావున వాహనదారులు, ట్రాక్టర్లు, ఇతరవ్యవసాయబంధిత అన్నివాహనాలకు వర్తించబడుతాయని వాహనాలు నడిపేవారు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

ఓట్‌ఫర్ ఓపిఎస్ చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

రాయదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

ఈ నెల 18న విజయవాడలో తలపెట్టిన ఓట్‌ఫర్ ఓపిఎస్ కోసం చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపిసిపిఎస్ ఈఏ రాష్ట్ర అసోషియేట్ ప్రసిడెంట్ ప్రేమ్‌నాథ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో ఓట్‌ఫర్‌ఓపిఎస్ గోడపత్రికలను విడుదలచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిపిఎస్ వారంలో రద్దు చేస్తామని చెప్పి మాట తప్పాడని, సిపిఎస్ ఉద్యోగులను మోసం చేశాడని విమర్శించారు. గతంలో ఉన్న చంద్రబాబునాయుడు సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యివిటి, ఫ్యామిలి ఫెన్షన్‌సదుపాయం కల్పించినా జగన్‌ఇచ్చిన హామీనినమ్మి మద్దతుగా ఉద్యోగులు జగన్ పక్క నిలబడ్డారు. అయినా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసినట్లు వారువిమర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి, మహేష్, చెన్నకేశవ, నాగేంద్ర, రాజు, పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోరీ

ఆలయం తాళాలు పగులగొట్టిన దృశ్యం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ పూలకుంట పంచాయతీ లేపాక్షి ప్రధాన రహదారిలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవార ం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయం నిర్మాణం పనులు జరుగుతున్న నేపథ్యంలో దుండగులు ఆలయం తలుపులు పగులగొట్టి లోపల వున్న సిమెంట్ మోటర్ గుడిగంటలతో పాటు ఇతర సామాగ్రిని తీసుకెళ్లినట్లు ఆలయ కమిటీ సభ్యులు వ్రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రక్షణగోడ నిర్మాణానికి భూమిపూజ

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భూమిపూజ చేస్తున్న దీపిక

పట్టణంలోని శ్రీకంఠపురం చెరువు మరువకు సంబంధించి రక్షణ గోడ, డ్రైనేజి నిర్మాణానికి బుధవారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భూమిపూజ చేశారు. 39.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరస్వతి పూజలో ఎంపి అభ్యర్థి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న శాంతమ్మ

హిందూపురం పట్టణం వివేకానంద మిలీనియం పాఠశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా జరిగిన సరస్వతిపూజలో హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీదేవికి శాంతమ్మ పూజలు నిర్వహించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులో పాటు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, పాఠశాల చైర్మన్ బైసాని రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో వెలసిన ఉమానర మ్మ దేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మొదట అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా 108 లింగాలు చండికేశ్వరస్వామి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జాబ్ కార్డు ఉన్న వారికి పూర్తి పనిదినాలు కల్పించండి...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న అదికారులు...

మండలంలోని ఆయా గ్రామ పంచాయితీల్లో పనులు చేస్తున్న ప్రతి కూలీల జాబ్ కార్డుకు వంద రోజులు పనిదినాలు కల్పించాలని ఏపిఓ రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ విజయమ్మ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేవం ఏర్పాటు చేశారు. అనంతరం ఏపిఓ రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు జాబ్‌కార్డులకు ఈ సంవత్సరంలో వంద రోజులు పని దినాలు కల్పించాలన్నారు. వేసవి దృష్టిలలో పెట్టుకొని ఎండ తీవ్రత ఉండటం వల్ల కూలీల సకాలంలో పనికి వచ్చే విధంగా తెలియజేశాయన్నారు. పనులు కోరే ప్రతి కూలీలకు పనులు కల్పించాలని, దినసరి కూలీ పడే విధంగా పనులు చేయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన గృహ నిర్మాణానికి 90రోజుల పని దినాలు కల్పించడం జరుగుతుందని, గృహ నిర్మాణ లబ్దిదారులకు 90రోజుల పని దినాలు త్వరగా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ అధికారి ఖలందర్, ఉపాధి హామీ ఈసీ రాజేష్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

బెలుగుప్ప, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అవగాహనా కార్యమ్ర దృశ్యం

మండల పరిధిలో తగ్గపర్తి గ్రామ ప్రజలకు భారతీయ స్టేట్ బ్యాంక్ నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. బెలుగుప్ప బ్రాంచ్ బ్యాంకుల్లో ఉండే స్కీముల గురించి లోన్స్ గురించి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన సామాజిక భద్రత పథకాలు, ఇన్సురెన్స్ గురించి పొదుపు సంఘాలు, సైబర్ నేరాల గురించి అర్థమయ్యే రీతిలో కళాకారుల చేత మ్యూజిక్‌తోపాటు మాటలు, పాటలు ద్వారా ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగసుబ్రహ్మణ్యం, టి.విశ్వనాథ్, కె.ఎరిస్వామి, మధునాయక్, కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.

రాళ్లదాడిలో ఒకరికి గాయాలు

హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ఒక ప్రధాన రహదారికి పేరు మార్పు కౌన్సిల్ అజెండాలో రూపొందించిన అంశాన్ని రద్దు చేయాలని కోరుతూ కమీషనర్ కార్యాలయంలో బిజెపి, విహెచ్‌పి నాయకులు, తదితరులు బుధవారం వినతిపత్రం అందచేశారు. కౌన్సిలర్ అంజలి, బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, మేడికుర్తి హరి, చారుకీర్తి, తదితరులు వున్నారు. అనంతరం కార్యాలయం బయటకు రాగానే కొందరు రాళ్ల దాడికి దిగారు. ఈ ఘటనలో గోరక్ష కమిటీ ప్రతినిధి ప్రకాష్ తలకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన ఎస్ఐ హారున్‌బాష ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. బాధితున్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ చేరుకుని ఆందోళన చేపట్టారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, దాడి చేసిన వారిని గుర్తించాల్సి వుందన్నారు.

జగనన్నతోనే మహిళా సంక్షేమం సాధ్యం

- జిల్లా ఎంపి,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య - కంబదూరులో మహిళ సంఘాలకు అసరా చెక్కును అందజేసిన రంగయ్య

కంబదూరు,పిబ్రవరి 14,ప్రభాతవార్త:

చెక్‌ను అందజేస్తున్న దృశ్యం

సీఎం జగనన్నతోనే మహిళ సంక్షేమం సాధ్యమని జిల్లా ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. బుధవారం కంబదూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పటు చేసిన వైఎయస్సార్ ఆసరా 4వ విడత ప్రారంభోత్సవ కార్యక్రమానికి తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరై స్వయం సహాయక మహిళా సంఘాల లబ్ధిదారులకు 5 కోట్ల 69 లక్షల 10 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన మహిళలు మాట్లాడుతూ మహిళ సంఘాలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అయితే పోదుపు సంఘాలను అక్క,చెల్లమ్మలను ఆర్థిక పరంగా అభివృద్ధి చేసిన మహోన్నత వ్యక్తి సిఎం జగన్ అని కోనియాడారు.తలారి రంగయ్య,మహిళ సంఘాలు నాయకులతో కలసి సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం రంగయ్య మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.చంద్రబాబు నాయుడు మహిళలను పసుపు కుంకుమ పథకంతో మోసం చేస్తే జగనన్న ఆసరా పథకం ద్వారా పొదుపు సంఘాల్లో వెలుగులు నింపారని తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలంతా కూడా జగనన్నకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులు,వైఎస్సార్‌సిపినాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

వేద పండితుల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం

బెలుగుప్ప, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వేద పండితులతో చిన్నారులకు అభ్యాసం చేయిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి జయంతి రోజు చిన్నారులకు ఎస్ఐ శివ, డాక్టర్ కార్తిక్‌రెడ్డి, కరస్పాండెంట్ మారెన్నల ఆధ్వర్యంలో సరస్వతి దేవికి, వినాయకునికి పూజలు నిర్వహించి చిన్నారులకు పలకలు ఉచితంగా అందించి పలకల మీద ఓం అని రాయించి అక్షరాభ్యాసం నిర్వహించారు. గ్రామాల నుంచి వచ్చిన తల్లిదండ్రులతో చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తుంటే ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి చెందిన హాస్టల్ వెల్ఫేర్‌ఆఫీసర్‌కు ఘన నివాళి

కొత్తచెరువు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కాసునాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన హాస్టల్ వెల్ఫేర్ ఆ

.తాడిపత్రి రమణ మహర్షి అనాధాశ్రమం విద్యార్థులు రికార్డు

-ఏడు మంది 750 కిలోమీటర్లు రోడ్డు స్కేటింగ్ పూర్తి

అనంతపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణంలో ఉన్న శ్రీ రమణ మహర్షి అనాధ పిల్లల రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అనాధాశ్రమం విద్యార్థులు రికార్డు సృష్టించడం విశేషం. ఏడు మంది విద్యార్థులు దాదాపు 750 కిలోమీటర్లు దూరం రోడ్డు మార్గాన విద్యార్థులు స్కేటింగ్ పూర్తి చేయ డంతో పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు. తాడిపత్రిలో శ్రీర మణ మహర్షి అనాధాశ్రమం సెక్రెటరీ రమణ మహేష్, స్కేటింగ్ కోచ్ బి. మధు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రమణ మహర్షి అనాధాశ్రమం విద్యా ర్థులు 7 మంది జిల్లాలో ఆగకుండా 750 కిలోమీరట్లు రోడ్ స్కేటింగ్‌ను ఈ నెల 12వ తేదిన ఉదయం 6:45 గంటలకు తాడిపత్రిలో మొదలు పెట్టినట్లు చెప్పారు. వారు తాడిపత్రి నుంచి గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, అనంత పు రం, లేపాక్షి, హిందూపురం, మడకశిర, పెనుకొండ, కొత్తచెరువు, ధర్మవ రం మీదుగా తిరిగి తాడిపత్రి రోడ్డు స్కేటింగ్ చేసి ఈ నెల 13వ తేది రాత్రి 8:45 గంటలకి ఆశ్రమం చేరుకున్నారన్నారు. 36 గంటల్లోనే 750కి విద్యా ర్థులు రోడ్డు స్కేటింగ్ పూర్తి చేయ డం విశేషం. అన్నారు. ఆడపిల్లలను చది విద్దాం.. ఆడ పిల్లలను రక్షిద్దాం ప్లాస్టిక్ కవర్లు నిషేదిద్దాం భూగర్భ జలాలను కాపడుకు ందా అనాధలను ఆదరిద్దాం, బాలల కా ర్మికులను నిరోదిద్దాం అనే నినాదాలతో రో డ్ స్కేటింగ్ చేశారు అని వారు వివరి ంచారు. దీని ద్వారా వజ్ర వరల్డ్ రికార్డు, హిందుస్థాన్ రికార్డు, ఏపియన్ కాంట ినెట ర్ రికార్డు, వజ్ర నేషనల్ రికార్డులను నెలకొల్పాలని విద్యార్థులు, స్కేటింగ్ చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ నెల 15వ తేది సాయంత్రం ఆరు గంటలకు పిల్లలకు అవార్డులు ఇచ్చేస్తారని తక్కువ సమయంలో చాలా వేగం గా రోడ్ స్కేటింగ్ చేశారని జడి జ్జలు చెప్పినట్లు నిర్వహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ సౌత్ జోన్ సెక్రెటరీ బి.ప్రతాప్, విద్యార్థులు ఇషాక్, యోగేంద్ర, పృథ్వీ, రామ్ చరణ్, భార్గవి, శ్రీరామ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు స్కేటింగ్ చేసిన విద్యార్థుల బృందం

కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు

కూడేరు,

ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి ఈ రోజు 3069 ఆరో గ్య కార్డులు చేరుకున్నాయి. ఇందు లో భాగంగా ఇప్పేరు, కూడేరు-1, తి మ్మాపురం సచివాల యాలకు ఆరో గ్యశ్రీ కార్డులు యంపిడిఓ చేతుల మీద సచివాలయం సెక్రట రీస్, ఏయన్‌యంలకు స్టాక్ ఇవ్వ డం జరిగింది. ఇప్పేరు 1517 కార్డులు, కూడేరు 1-943, తిమ్మాపురం - 609, కార్డ్స్ రావడం జరిగినది. మిగతా సచివాలయాలకు కూడా కార్డ్స్ రావాల్సి ంది. ఈ కార్డులు వాలెంటరీస్, ఏయన్‌యంలు ద్వారా ఇంటికి, ఇంటికి వ చ్చి ఇకైవైసి చేసి లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా 5 లక్షల నుంచి 25 లక్షలు వరకు అన్ని ఆసుపత్రిలో వైద్య సేవలు ఉచితంగా అందించబడును అని యంపిడిఓ శ్రీ మహమ్మద్ బాషా తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తలూపూర్ నాగభూషణరెడ్డి ఏఓ ఈఓ ఆర్‌డి, ఎ.రవీంద్ర హెల్త్ సూపర్ వైజర్, సావిత్రి చంద్రకళ, రాధికా ఎఎన్ ఎంలు ఆశాలు శివప్రసాద్ హెల్త్ అసిస్టెంట్, సచివాలయం సెక్రెటరీస్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులను అందజేస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర

.డిఎస్సీలో పోస్టులు పెరగాలంటే 117 జిఓ రద్దు చేయాల్సిందే - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న డిఎస్సీలో కేవలం 6100 పోస్టులు భర్తీ చేయడా నికి కారణం 117 జీవో అమలు చేయడమే అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎం ప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజ య్‌భాస్కర్ విమర్శించారు. జిఓ నెంబర్ 117 అ మలు చేయడం వల్ల దాదాపు 5250 ప్రాథ మిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3,4, 5, 6, 7, 8 తరగతులను ఉన్నత పాఠశాలల్లోకి విలీ నం చేశారన్నారు. విలీనం వల్ల వేల సంఖ్యలో సెండరీ రగేడ్ టీచర్ల పోస్టు లు రద్దు కావడం జరిగిందని అన్నారు. టెట్ డిఎస్సీకి కేవలం 30 రోజులు సమయం ఉండడం వల్ల అభ్యర్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.

మాట్లాడుతున్న నల్లపల్లి విజయ్ భాస్కర్

బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ గదర్-2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఆదివారం 5:30 గంటలకు జీ తెలుగులో

అనంతపురం,

ఫిబ్రవరి 14 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో అత్య ంత ఆదరణ పొందిన ఛానెళ్లలో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకు ంటోంది. వారంవారం సరికొత్త సినిమాలతో తె లుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మ రో బ్లాక్‌బస్టర్ హిట్స్‌ను ఈ ఆదివారం కాను కగా అందించనుంది. అనిల్ శర్మ దర్శకత్వంలో 20 01లో వచ్చిన బ్లాక్‌బస్టర్ గదర్ ఏక్ ప్రేమ కథ కు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది. బాలీ వు డ్ స్టార్ యాక్టర్స్ సన్ని డియోల్, అమిషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించారు.



గదర్-2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ షో పోస్టర్

శ్రీ చైతన్యలో వసంత పంచమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశా లలో వసంత పంచమి వేడు కలను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారం భించారు. సుబ్బారెడ్డి మాటాడుతూ.. మాఘమా సము ప్రారంభంలో వచ్చే పంచమి రోజున సరస్వతి దేవి జన్మదినమని బ్రహ్మ పురాణం ప్రకారం చదువుల తల్లి సరస్వతీదేవి ఆరోజు జన్మనిం చిందని ఆ రోజున పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేసినట్లైతే మంచి ఉన్నత విద్యావంతులు అవుతారని నమ్మకం చాలా మంది తల్లిదండ్రులలో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరా వు, ఏఓ గోపాల్, డిన్లు సిరాజుద్దీన్; అప్పలనాయుడు, మహేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి, తేజస్విని, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

మోక్షిత్ స్కూల్‌లో వసంత పంచమి, అక్షరాభ్యాస వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

.స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్ లోని శ్రీ షిర్డిసాయి మోక్షిత్ స్కూ ల్‌క్ష వసంత పంచ మి, అక్షరా భ్యాస వేడుకలు అట్టహాసంగా జరి గాయి. మాఘమాసం ఐదో రోజు అనగా శ్రీ పంచమి సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా మోక్షిత్ స్కూల్‌లో సరస్వతి దేవి పూజ, చిన్నారులకు అక్షరాభ్యాసం అట్టహా సంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠ శాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి, ఉపాధ్యా య బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మినర్వా పాఠశాలలో వైభవంగా వసంత పంచమి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

.స్థానిక అశోక్ నగర్‌లోని మిన ర్వా పాఠశాలలో నేడు వసంత పం చమి వేడుకలను ఉత్సాహభరి తంగా జరుపుకొ న్నారు. పాఠశాల కరస్పాండెంట్ భాస్కరరెడ్డి స్వహ స్థాలతో విద్యార్థుల సమక్షంలో పండితుల చేత సరస్వతి పూజ వైద్యవోపేతంగా జరుపబడింది. 10వ తరగతి పూర్తి చేసుకోబో తున్న విద్యార్థులకు, పాఠశాలలోని విద్యా ర్థులందరికీ చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు లభించాలన్నారు. చివర గా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు గురువుల చేత ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.

వసంత పంచమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు

శింగనమల,

ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదా రులు ఆలూరు సాంబశివారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం నాగులగుడ్డం తాండా గ్రామంలో వైసీపీ పార్టీ నేతలు సేవాలాల్ మహారాజ్ స్వామి గుడివద్ద పూజలు చేసి కేక్ కట్ చేసి ఆలూ రు సాంబశివారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరా ంజినేయులు హాజరయ్యారు. ఈసంద ర్భంగా గ్రామస్తులకు వైకాపా జిల్లా కోశాధికారి శ్రీనివాసులు నాయక్ అన్నదానం చేయడంజరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుని ఆశీస్సుల వల్ల ఆలూరు సాంబశివారెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయ సముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్, వైకాపా ఎంపిటిసి లక్ష్మినారాయణ, నారాయణ స్వామి, లోకనాథ్, నాగేంద్ర, ఎం.రామకృష్ణ, శీన, భాస్కర్‌నాయక్, వైకాపా ఎస్టీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్, ఎం.నరేష్‌నాయక్, విజయ్‌కుమార్‌నాయక్, ఆదినాయక్, చిన్ని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసీపీ శ్రేణులు

నేడు పదో తరగతి పరీక్షలపై ఆర్జెడి సమీక్ష

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈ నెల 15వ తేది నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో మార్చి 2024 జరగబోయే పదో తరగతి పరీక్షల ఉదయం 9:45 గంటలకు పైన ఆర్జెడి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని డిఈఓ బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అనంతపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సి పా ల్స్, ఎంఈఓ-1, ఎంఈఓ-2లు సమీక్ష సమావేశానికి తప్పకుండా హాజరు కావాలనికోరారు.

దైవ సేవకుల సదస్సు విజయవంతం చేయండి

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

ఉమ్మడి అనంత జిల్లాలోని దైవ సేవకుల సదస్సు గురువారం ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు గుత్తి రోడ్డులోని కేటీ ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని కావున ఉమ్మ డి అనంత జిల్లాలోని దైవ సేవకు లందరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కన్వీనర్ పిడిఎస్‌జె బెన్హర్ బాబు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు.ఈ సదస్సుకు అంతర్జాతాయ ప్రసం గీకురాలు డాక్టర్. వైఎస్ విమలారెడ్డి,క్రిస్టియన్ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ,ప్రభుత్వ క్రీస్టియన్ సెల్ గౌరవ సలహా దారుడు డాక్టర్ ఫాదర్ బాలస్వామి విచ్చేయడం జరుగుతుందని కావున ఉమ్మడి అనంత జిల్లాలోని దైవ సేవకులందరు ఈ సదస్సులో పాల్గొలని వారు కోరారు.

నిదనవాడ పెద్దమ్మకు ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో నిదనవాడ పెద్దమ్మ తల్లి

కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

శింగనమల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో పెద్దమ్మదేవాలయం గుడిగో పురం నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా బుధవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తాదులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ శమంతకమని, తరిమెల రంగారెడ్డి, పావని ఆసుపత్రి అధినేత గుత్తా రవీందర్, కంచి రెడ్డి భాస్క ర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎస్‌వి.నారాయణరెడ్డి, రంగారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, పెద్దిరె డ్డి, అప్పిరెడ్డి, చెన్నారెడ్డి, అరుణ ప్రతాప్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, చెన్నకేశవులు, రవీంద్రనాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మినారా యణ రెడ్డి, కృష్ణమోహన్, పెద్దిరెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సేవాగడ్‌లో ఉచిత వైద్య శిభిరం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రమణానాయక్

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమణానాయక్

శింగనమల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నారాయణ ట్రస్టు సౌజన్యంతో జనరల్ సర్జన్ డా.రమణనాయక్, ఫిజిషి యన్ డాక్టర్ రఘురామ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహిం చారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో సేవాలాల్ జయంతిని పురస్కరి ంచు కుని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి బంజారాలు దాదాపు లక్ష మం దికిపైగా బస్సుల్లో వచ్చి దర్శించుకుంటారు. వీరిని దృష్టిలో ఉంచుకుని డాక్టర్ రమణానాయక్ ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక మంది భక్తులు వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ట్రస్టు సభ్యులు జనార్ధన్‌నాయక్, టిటిడి సభ్యులు అశ్వర్థనాయక్, కేశవనాయక్, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరితో బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ధర్మవరం నియో జకవర్గం బత్తలపల్లి మండలం సంజీ వ పురం గ్రామంలో బుధవారం నారా చం ద్రబాబునాయుడు అక్రమ అరెస్టును త ట్టుకోలేక మృతిచెందిన వారి కుటుం బా లను నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పరామర్శిం చా రు. ఈ సందర్భంగా వారి కుటుం బాల కు ఆర్థిక సాయం అందించి తాము అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారా భువనేశ్వ రితో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నారా భువనేశ్వరితో బండారు శ్రావణిశ్రీ

వైకాపాను ఆదరించండి

- నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటాను - సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

శింగనమల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీఎన్నికల్లో శింగనమల నియోజకవర్గంలో వైకాపాను ఆదరించాలని సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని పెరవళి, జులూ కాలువ, జలాలపురం, కొరివిపల్లి, సలకం చెరువు, సోదనపల్లి గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయ కులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని నాయకుల ఇళ్లకు వెళ్లి పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేస్తా మని, మీ అందరికీ అందుబాటులో ఉంటానని, తనను గెలిపిం చాల న్నారు. గ్రామాల్లోని అవ్వాతా తలను పలకరిస్తూ వారి బాగోగులను అడి గి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షే మం, అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. దేశం లో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే జగన్ పేద ప్రజల కోసం ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి దానిని అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నాడు నేడు కింద ప్రభుత్వ రూపురేఖలను మార్చరన్నారు. ఆనాడు దివంగత నేత వైఎస్ఆర్ పేదల విద్యార్తుల జీవితాలను మార్చేందుకు ఫీజు రీయెంబర్స్ మెంట్‌ప్రవేశ పెట్టి ఎంతో మంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపారని, అలాగే ఆరోగ్యం విష యంలో కూడా శ్రద్ధ చూపించి పేదలకు రూపాయి ఖర్చు కాకుండా ఆరో గ్యశ్రీ ప్రవేశ పెట్టారన్నారు. తండ్రి బాటలో నడుస్తూ ఇచ్చిన మాటప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి మళ్లీ రావాలంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి యోగేశ్వరి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వృద్ధునితో మాట్లాడుతున్న సమన్వకర్త ఎం.వీరాంజినేయులు

గ్రామస్తులతో పరిచయం చేసు కుంటున్న సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

సంఘమిత్ర కాలనీవాసుల తాగునీటి ఎద్దడిని పరిష్కరించిన టిసి వరుణ్

- ఒక ఫోన్‌కాల్‌తో స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

- ట్యాంకర్లతో రక్షిత మంచినీరు సరఫరా

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

సంఘమిత్ర కాలనీలో 10 రోజులుగా తాగునీటి ఎద్దడిపై కాలనీప్రజలు మున్సిపల్ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదు. వేసవిలో అనంత ప్రజల కోసం జనసేన జిల్లా అధ్య క్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఉచితంగా రక్షిత మంచినీటిని సరఫరా చేశారు. ఏ కాలనీలో అయినా సమస్య వుంటే ఈ నెం బర్‌కు ఫోన్ చేయాలని హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. 10రోజులుగా సంఘ మిత్ర కాలనీలో నీటి సమస్య ఎదురు కావడంతో కాలనీ వాసులు హెల్ప్‌లైన్ నెంబర్ ద్వారా జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన టిసి వరుణ్ కాలనీవాసుల సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. దీంతో ట్యాంకర్ల ద్వారా కాలనీకి మంచినీటిని సరఫరా చేయించారు. సంఘమిత్ర కాలనీ ప్రజలకు అన్ని వేళలా అందు బాటులో వుంటూ అండగా వుంటానని టిసి వరుణ్ భరోసా ఇచ్చారు. ఒక్క ఫోన్‌కాల్‌తో స్పందించి తమ సమస్యను పరిష్కరించిన టిసి వర ుణ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర య్య, నగర ఉపాధ్యక్షులు సదానం దం, జిల్లా ప్రధాన కార్యదర్శి కు మ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శు లు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్‌కుమార్, సిద్దు, అవుకు విజ యకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, వల్లంశెట్టి రమణ, ఆకుల అశోక్, నాయకులు విజయ్ రాయల్, ఉదయ్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులు

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రి దా మోదరం సంజీవయ్య చిరస్మరణీయులని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జా యింట్ కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూల్ జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడులో ఒక దళిత కుటుంబంలో జని ్మంచారన్నారు. ఆయన రాష్ట్ర మంత్రిగా ఆంధ్రరాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రిగా సేవలు అందించారని, చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన సేవలను కొనియాడారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు ప్రజాహిత పాలన కోసం అనేక సంస్క ్రణలు అమలు చేసి అందరి మన్ననలు పొందారన్నారు. సమాజానికి వెనుక ్బడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాల న్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదా యకమన్నారు. సాధారణ దళిత కుటు ంబం లో జన్మించి చిన్నతనం నుండి ఎంతో కష్ట పడి ఉన్నత స్థాయికి ఎది గారన్నారు. దా మోదరం సంజీవయ్య జాతికి చేసిన సేవ లను గుర్తించి 2008 లో విశాఖపట్ ణంలో స్థాపితమైన ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూని వర్సి టీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీ వయ్య నేషనల్ లా యూనివర్సిటీగా పేరు మార్చారని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సో షల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిఆర్ డిఎ పిడి నర సింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సంక్షే మశాఖ ఎడి రామసుబ్బారెడ్డి, మార్కెటింగ్ ఎడి చౌదరి, క్రిస్టియన్ మైనార్టీ అధికారి మధుసూదన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జాయింట్ కలెక్టర్

అక్రమ మద్యం స్వాధీనం - ఎస్ఐ చంద్రశేఖర్

శింగనమల,

ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పీ పర్యవేక్షణలో శింగ నమల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉత్తర్వు ల మేరకు ఎస్ఐ చంద్రశే ఖర్‌కు అందిన సమాచారం మేరకు మండ ల కేంద్రంలో ఆర్టిసి బస్టాండ్ వద్ద అక్రమ మద్యం విక్రయిస్తున్న అన ంత హరికృష్ణ, లక్ష్మినారాయణ అనే వ్యక్తి నుంచి 13 (180 ఎంఎల్) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ చితంబరప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నింధితున్ని అరెస్టు చేసిన దృశ్యం

పట్టణ ప్రజలు విద్యుత్ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోండి - ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేస్ సూచన

ధర్మవరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని మార్కెట్‌యార్డు సబ్ స్టేషన్‌లో శుక్రవారం 16వ తేదిన ఉదయం 11:30 గంటల నుంచి మద్యాహ్నం 1:30 గంటల వరకు ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్-అనంతపురం రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జెవి.రమేష్ పేర్కొన్నారు. ఈ విద్యుత్ అవగాహ

04ATP14_04ATP14.qxd 14-02-2024 PM 11:09 Page 1

పసుపు దళంలోకి వలసలు షురూ..

- 30 కుటుంబాలతో పిజిఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరిక
- మై ఫస్ట్ వోట్ ఫర్ సిబిఎన్.. కాదు ఆల్ ఓట్స్ ఫర్ సిబిఎన్ : పిజెఆర్

టీడీపీలో చేరుతున్న వారికి క ండువాలను కప్పి ఆహ్వానిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న ఘట్టం ముగిసి బాబు బ్యాలెట్ బాక్స్ ఓపెన్ అయిపోయిందని చేరికపై చేరికలతో గుంతకల్ నియోజకవర్గంలో వైసీపీకి దడ మొదలైందని పామిడి మండలంలోని సంత మార్కెట్‌కు చెందిన 30 కుటుంబాలు ఏకధాటిగా తెలుగుదేశం చేరడంపై ఈ రోజు జరిగిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ మైదానంలో పండగ వాతావరణం నెలకొంది అన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి తెలుగుదేశం యువ నాయకుడు నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా చేపట్టిన ఫస్ట్ ఓ ట్ ఫర్ సిబిఎన్, మొదటిసారి ఓటు అవకాశం కలిగిన యువకులకు అవగాహన క్యాంపెయిన్లు భాగంగా ఈ రోజు పామిడి సంతమార్కెట్‌లో నివసిస్తున్న 30 కుటుంబాలు ఏకధాటిగా బాబు చేసిన భవిష్యత్తు కార్యచరణపై నెలకొల్పిన పరిశ్రమల అవగాహన తెలుసుకొని కుటుంబంలోని ప్రతి ఒక్కరు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశంలో చేరటం పామిడి మండల ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సందర్భంగా గుంతకల్ తెలుగుదేశం సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవాన ందరెడ్డి మాట్లాడుతూ.. జగనన్న ఫ్యాన్‌కు రోజురోజుకి రెక్కలు ఊడుతూ చివరికి బేరింగ్‌బ్లాక్ అయినట్టుగా ఈ రోజు తెలుగుదేశంలో చేరికలను చూసి వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. వారి చేరికలను శతవిధాలుగా ఆపడానికి ప్రయత్నించిన కట్టలు తెంచు కొని యువతరం తెలుగుదేశంలో చేరటం ఈరోజు చాలా సంతో షంగా ఉందన్నారు. ఏ నాయకుడైనా మంచి చేస్తే ఈరో జు కాకున్నా రేపైనా గుర్తిస్తారని అదే విధంగా భావితరాల భవిష్యత్తు ఆలోచించి తెచ్చిన పరిశ్రమలు కియా ఆటో మొబైల్స్ కానీ పామిడి మండలంలోని వాలి గ్రీన్ స్ గార్మెంట్స్ కానీ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలుసుకున్న ప్రజలు ఆరోజు స్వచ్ఛందంగా తెలుగుదేశంలో చేరార ని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి, తెలుగు దేశం పార్టీలో చేరిన పామిడి సంత మార్కెట్ యువకులు పాల్గొన్నారు.

బరువవుతున్న పోషణ.. అంతరిస్తున్న పశుసంపద

- కభేళాలకు పశువులు.. దళారులకు కాసుల పంట
- పశువుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయటంలో అధికారుల విఫలం

.జాతీయ రహదారిపై తరళిపోతున్న పశువులు

పామిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు మేత దొరకని కారణంగా పోషణ బరువవుతున్న క్రమంలో పశుసంపద అంతరించి పోతున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రైతులు వ్యవసాయాన్ని సాగించాలంటే అవసరమైన పశువులు మేత దొరకక నేడు కబేళాలకు తరులుతున్నాయి. గోవధ నిషేదం అంటూ ఒకవైపు హిందూ సమాజం ఆందోళనలు ఉధృతం అవుతున్నప్పటికీ మరోవైపు తెలంగాణ, కర్ణాటక తమిళనాడు ప్రాంతాల్లోని కభేళాలకు ఆవులు, గేదల అక్రమ రవాణా నిత్యకృత్యంగా మారింది. పెద్దవడుగూరు మండల కాసేపల్లి టోల్‌ప్లాజా సమీపంలో గత బుధవారం కర్ణాటక ప్రాంతానికి పశువులను తరలించే కంటైనర్ బోల్లా పడి అందులోని 36 ఆవులు, గేదెలు, ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటనే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుత తరుణంలో వ్యవసాయాన్ని కొనసాగించే రైతులంతా యంత్రాలవైపు మొగ్గు చూపుతుండటం కారణంగా పంటల సాగులో ముఖ్యమైన పశువులు నేడు అంతరిస్తుండటం ద్వార భవిష్యత్తులో వ్యవసాయరంగం ప్రశ్నార్థకంగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇదివరకూ రైతులు సాగు చేస్తున్న పంటల్లో అధిక దిగుబడులను సాదించేం దుకు ఆవులు, గేదెల పేడ ద్వార ఉత్పత్తయ్యే సేంద్రీయ ఎరువులను వినియోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుత తరుణంలో సేంద్రీయ ఎరులను కాకుండా రసాయన ఎరువుల వినియోగానికే రైతన్నలు మొగ్గు చూపుతుండటం కారణంగా పండించే పంటలు విషతుల్యం అవుతుం డటం ఫలితంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నది పలువురి వాధన. వేసవికాలం భానుడి తాపానికి మేత దొరకక పోవటంతో పశువుల పోషణ బారమై రైతులు వాటిని కభేళాలకు తరలిస్తూ పశువుల పెంపకానికి దూరంగా ఉంటున్నట్లు సమాచారం. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని ధళాంలు పశువులను కొనుగోలు చేస్తూ కభేళాలకు తరలించే వ్యాపారాన్ని విచ్చలవిడిగా సాగిస్తూ ప్రతి ఆదివారం జిల్లా కేంద్రలోని జరుగుతున్న సంత లో బారీగా కొనుగోలు చేయ టం, రైతల నుండి నేరుగా కోను గోలు చేస్తూ తెలంగాణ, కర్ణా టక, తమిళనాడులోని కభేళా లకు తరలిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. పశుసం వర్ధక అధికారులు దృవీకరించిన పశు వులను మాత్రమే కభేళాలకు తరలించాలన్న నిబందనలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతారు దళారులు ఆవు లు, గేదెలను అక్రమంగా తరలిస్తూ యథేశ్చగా తమ వ్యాపారాన్ని కొనసాగి స్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిసు న్నాయి. ప్రభుత్వ యం త్రాం గమైన పశుసంవర్ధక, పోలీస్ అధికారులు ఆవులు, గేదెల అక్రమ రవాణాపై దృష్టిని కేంద్రీకరించటంలో విఫలమవ్వటంతో దళారులకు కాసుల పంట పండుతోందని ఇప్పటికైనా ఆయాశాఖల అధికారులు స్పందించి పశువుల అక్రమ రవణాకు అడ్డుకట్ట వేస్తూ అందుకు బాధ్యు లైన వారిపై కఠిన చర్యల కు పాల్పడుతూ దళారుల వ్యాపారాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు కోరుతున్నారు.

నారాచంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడమే నాధ్యేయం

24 పార్టీ ప్రజల అభివృద్ధి కోసమే నా కృషి - ప్రజల క్షేమము వారి సంక్షేమమే నాలక్ష్యం-గుండుమల

బాబుతో నేను అంటున్న గుండుమల

చంద్రబాబును సన్మానిస్తున్న గుండుమల

నారాలోకేష్‌తో పాద యాత్రలో గుండుమల

మడకశిర ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: కనరో వేడుకలు కోటి కనులు చాలవిక అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు మడకశిర నియో జకవర్గ వ్యాప్తంగా వినూ త్నరీ తిలో నిర్వహిస్తున్నారు గుండుమల తిప్పేస్వామి. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేయాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే అవుతుందని విశ్వసించి అప్పటి నుండి ఆయన వెన్నంటే ఉంటూ రాష్ట్రాభివృద్ధిలో నేను సైతం అంటూ పార్టీ కోసం తపిస్తున్న వ్యక్తి గుండుమల తిప్పేస్వామి. 2019 ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ ఓటమి పాలై డీలా పడిపోయి నిరుత్సాహం ఆవహించిన వేళ పార్టీ ఓటమిని తాను దిగమింగుకొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి వారిని ఉత్తేజపరుస్తూ పార్టీ కార్యక్రమాల్ని నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ ఉనికిని రెట్టింపు చేశారు గుండుమల తిప్పేస్వామి. తెలుగుదేశం పార్టీ పట్టు కోల్పోకుండా ప్రతిపక్షనాయకుడిగా అధికార పక్షాన్ని ఎండ గడుతూ ధీటైన ప్రతిపక్షనాయకుడి పాత్ర పోషిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చి తెలిసిన వెంటనే స్పందించే ఏకైక నాయకుడు గుండుమల తిప్పేస్వామి. అధిష్ఠానం ఆదేశాలమేరకు బాదుడే-బాదుడు, ఇదేం ఖర్మ, సెల్ఫీ ఛాలెంజ్, రోడ్లు సరిగా లేవని పాదయాత్రలు, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, కుటుంబ సాధికార సారథులతో ఓటరు లిస్ట్ వెరిఫికేషన్‌లు, మహాశక్తి కార్యక్రమము, మైనార్టీ జిల్లా స్థాయి సదస్సు, నాయి బ్రాహ్మణ జిల్లా స్థాయి సదస్సు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, బాబు మ్యారిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ, జయహో బిసీ కార్యక్రమాలను అంచనాలకు మించి చేశారు. నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో మడకశిరను టాప్ 10లో నిలిపిన ఘనత మన గుండుమలది. చంద్రబాబు అరెస్టుతో చంద్రబాబు విడుదల కోసం బాబుతో నేను అంటూ నియోజకవర్గవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు పాదయాత్రలు, దేవాలయాలలో ప్రత్యేక పూజలు, మసీ దులలో నమాజులు, చర్చిలో ప్రార్థనలు కార్యక్ర మాలను నిర్వహించారు. చంద్రబాబు నాయుడు విడుదల య్యే వర కు సుమారు 50 రోజుల పాటు అనేక రకాలుగా కార్యక్ర మాలను మేము సైతం అంటూ నిర్వహించారు. నమ్మకానికి, విశ్వాసానికి, విశ్వసనీ యతకు అమ్మ లాంటి వాడు మన గుండుమల తిప్పేస్వామి అని ఇక్కడి ప్రజల విశ్వాసం. ఈ సారి జరిగే ఎన్నికలు అన్ని పార్టీలకు కీలకంగా మారాయి. ఈ నేపథ్య ంలో నారాచంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయ డమే ధ్యేయంగా తనదైన శైలిలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ వ్యాప్తంగా పలు రకాలుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నారాచంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలనే నినాదంతో నిత్యం ప్రజలతో ఉంటూ గుండుమల తిప్పేస్వామి నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి మా బలం గుండుమల, మా ధైర్యం గుండుమల, మా భరోసా గుండుమల, మా నమ్మకం గుండు మల అంటూ ఆకర్షితులై అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఇలా పార్టీ కోసం ప్రజల కోసం శ్రమిస్తున్న శ్రామికుడికి ఈ సారైనా పురం పార్లమెంటు టికెట్ ఇవ్వాలని ప్రజలు మొరపెట్టుకొంటున్నారు. గుండుమల తిప్పేస్వామి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తే ఖచ్చితంగా భారీ మెజార్టీ లభిస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

వైఎస్ఆర్ అర్బన్ పిహెచ్‌సిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బేరుపల్లి వద్ద నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి సచివాల యం పరిధిలో హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారని, పట్టణ ప్రాంతంలో మున్సిపాలిటీకి సంబంధించి నాలుగు వైపులా నాలుగు డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రా లను అత్యాధునిక వసతితో కూడిన భవనాలు, పనిముట్లు, నూతన హంగు లతో కూడిన వసతులతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి కార్పోరే ట్‌స్థాయి వైద్య సేవలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలువకు నోటీసులు..

కాలవ శ్రీనివాసులకు నోటీసులు అందజేస్తున్న రాయదుర్గం పోలీసులు

రాయదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు బుధవారం స్థానిక పోలీసులు కాలవ నివాసానికి వెళ్లి 41ఏ నోటీసులు జారీ చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ చేసే కార్యక్రమం గుమ్మఘట్టలో ఏర్పాటు చేయడంతో ఆ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వెళుతున్నట్లు సమాచారం తెలుసుకున్న కాలవ శ్రీనివాసులు ప్రభుత్వ కార్యక్రమానికి ఏహోదాతో మెట్టు వెళుతారని ఐకెపి ఏసీ గంగాధర్‌ను కాలవ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పరిగణలో తీసుకొని తాను ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం వెల్లడిస్తామని గంగాధర్ పేర్కొనడంతో కాలవ తాను కూడా సమావేశానికి వస్తానంటూ పేర్కొన్నారు. ఈ విషయంను తెలుసుకున్న స్థానిక సీఐ శ్రీనివాసులు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని కాలవను అడ్డుకునేందుకు ఆయన నివాసానికి చేరుకుని సమావేశానికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ గృహ నిర్బంధం చేస్తూ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇంటి ముందు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో కాలవ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాను మాజీ మంత్రి అని మెట్టుకు అనుమతి ఉన్నమాత్రన తనకెందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఎలాంటి హోదా లేకున్నా ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఇసూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పుష్కరిని నిర్మాణానికి భూమిపూజ.

భూమి పూజ నిర్వహిస్తున్న కాపు రామచంద్రారెడ్డి దంపతులు

రాయదుర్గం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్న వెంకట రమణస్వామి దేవాలయంలో నూతనంగా పుష్కరినితో పాటు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి టిటిడి ఛైర్మెన్‌గా ఉన్న వైవి.సు బ్బారెడ్డి వద్ద చర్చించి టిటిడి నిధులు రూ.2.65కోట్లు మంజూరు చేయిం చడంలో కృషి చేశారు. అలాగే స్థానిక దేవాలయంలో భక్తుల విరాళాలతో పాటు హుండి నిధులను కలుపుకుని రూ.4.5 కోట్ల నిధులు జమ కాగా ఆ నిధులతో పుష్కరిన్ని, కాంపౌండ్ వాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. కాపు దంపతులు భూమి పూజ నిర్వహించగా ఈ కార్యక్రమంలలో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, ఛైర్మెన్ శిల్ప, ఉపేంద్రరెడ్డి, ఆలయ కమిటి ఛైర్మెన్ పాలాక్షిరెడ్డి, ఆలయ ఈఓ నరసిం హా రెడ్డి, ఇతర కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, పట్టణ ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోయినా దుర్గంకు దూరం కాలేదు.. కాపు

మీ రామచంద్రారెడ్డి రాయదుర్గంలోనే ఉంటాడు... కాపు - అవకాశం వస్తే మీ సహాయం కోరుతా.... కాపు - విద్య, వైద్యం నికి పెద్ద పీట వేసిన సీఎం జగన్... మెట్టు - జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి... మెట్టు

మెఘా చెక్కును అందజేస్తున్న విప్ కాపు, మెట్టు గోవిందరెడ్డి

కాపు, మెట్టు, ఎంపిపి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

ఓడిపోయినా కూడా దుర్గంకు దూరం కాలేదని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం జరిగిన వైయస్ఆర్ ఆసరా నాలుగవ విడత సంబరాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయబడిన నాలుగవ విడత వైయస్ ఆర్ సంబరాలు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రార్థనతో ప్రారంభమైన సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. ఈ సందర్భం గా విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకా ంతరెడ్డి, ఎంపిపి భవాని, వైస్ ఎంపిపి సిరిగే జయమ్మ, శ్రీలక్ష్మి మండల సమైఖ్య లీడర్లు మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2014ఎన్నికల్లో ఓడిపోయినా కూడా దుర్గంకు దూరం కాలేదని, 2019ఎన్నికల్లో దుర్గం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిచానని, ఓడినా గెలిచినా ఎక్కడికి వెళ్లకుండా దుర్గంలోనే ఉన్నానని, ఎమ్మెల్యే గుర్తుకు రావాలంటే ఏదైనా గుర్తింపు వచ్చేటట్లు పని చేస్తేనే ఎమ్మెల్యే అంటూ కాపు రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన గుర్తింపు పనులను కార్యక్ర మములను గుర్తు చేశారు. గుమ్మఘట్ట మండలంలోని సుమారుగా 20 గ్రామాలకు పైగానే రోడ్లు వేయించిన ఘనత నాదేనన్నారు. చరిత్రలో గుర్తుం డి పోయేలాగా రోడ్లను వేశానని, ఆయా గ్రామాలకు శ్రీరామి రెడ్డి పథకం ద్వారా నీళ్లను అందించడం జరిగిందన్నారు. మీ రామచంద్రారెడ్డి రాయదుర్గంలోనే ఉంటాడని, ఎవర్ని పోగొట్టుకోనని, ఉదయం 5గంటల నుండి రాత్రి 11గంటల వరకు అందరికి అందుబాటులో ఉంటానని అందరూ నా వారే మీ బంధువుగా వేలా మంది శవాలను నా భుజం మీద మోశాని, సేవ చేయ డానికి నేను ఉంటానని, నేను మీ వాడని మీ రామచంద్రారెడ్డిని గుర్తు పెట్టు కొని మీరు నాకు సహాయం చేసే పరిస్థితి వస్తే మీ సహాయం కోరు తానని ప్రజలు ఎప్పుడు మీ సహాయం అందించడానికి సిద్దంగా ఉన్నా మని అంగీకరించారు. మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేశాడని పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కు విద్యా కానుక, విద్యా దీవెన, అమ్మ ఒడి, ఒకటి నుండి 25లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా పేదలందరికి ఉచితంగా వైద్యం అందించాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి ఆశీర్వదించి మరోసారి ముఖ్య మంత్రిగా చే యాలని కోరారు. జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మాట్లాడుతూ దుర్గం నియోజక వర్గానికి మెట్టు గోవిందరెడ్డిని గెలిపించి వైసీపీ పార్టీని కాపు రామచంద్రా రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి సమన్వయంగా కలిసి నియోజకవర్గం అభివృద్ధి చే యాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో 688 మహిళా సంఘాలు 6932 సభ్యులకు రూ.3.02కోట్ల రూపాయలను మెగా చెక్కును అందజేశారు. డిఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాలు కా ర్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బం దోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బి.శ్రీనివాసులు, ఏపిస్టేట్ హౌసింగ్ డైరెక్టర్ ఇల్లూరు శ్రీనివాసులు, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు, మండల కన్వీనర్ గౌనీ లక్ష్మీకాంతరెడ్డి, ఎంపిపి భవాని, వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి, సిరిగే జయమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు, తహసీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఎం.గౌరీదేవి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్, ఏపిఎం కళానాయక్, సిసిలు ఆనిమేటర్లు, మహిళా సంఘం లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త కనిపించకూడదు

-ఎప్పటికప్పుడు కంపోస్టు తరలించాలి - ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాల్సిందే
- పారిశుద్ధ్య కార్యదర్శుల పర్యవేక్షణ తప్పనిసరి - అనంత నగర కమిషనర్ మేఘ స్వరూప్

కార్మికులతో మాట్లాడుతున్న నగర కమిషనర్

అనంతపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ బుధవారం 1వ పారిశుద్ధ్య సర్కిల్ నందు పారిశుద్ధ్య కార్మికుల మస్టర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని 2వ,3వ,5వ రోడ్డు, ఆజాద్‌నగర్, లక్ష్మినగర్ మరియు కోవూర్ నగర్ తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణా విధానాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల యొక్క విధులను పర్యవేక్షించి వారి మస్టర్ విధానాలను పరిశీలించారు. ప్రతి పారిశుద్ధ్యకార్మికుడు చేతితొడుగులు ధరించాలని, శానిటరీ కార్యదర్శులకు పలు ఆదేశాలు ఇచ్చారు. చెత్త సేకరణతో పాటు ఆయా డివిజన్‌లలో మురుగునీటి పారుదల వ్యవస్థను పరిశీలించారు. అటెండెన్స్ సేకరించు పని సమయం ఉదయం 5.30 నిమిషములకు పూర్తి చేసి విధులలోకి వెళ్ళాలని 6 అవుతున్నా విధులకు రావటం ఏంటని ఇలా అయితే ముఖ్య రహదారులు సమయంలో ఎలా శుభ్రం చేస్తారని, ఇలాంటి తప్పులు మరలా చేస్తే ఉపేక్షించేది లేదని, ఎట్టి పరిస్థితులలో 5.30కు అటెండెన్స్ ముగిం చుకొని విధులలో ఉండాలని హెచ్చరిస్తూ, రోడ్లపై చెత్త కనిపించకూడదని కార్మికులకు కమిషనర్ స్పష్టం చేశారు.

విశ్వేశ్వరుని చొరవతో కూడేరు మరుట్ల సర్వీస్ రోడ్డుకు మహర్ధశ

- వార్త దినపత్రిక కథనానికి ప్రత్యేక స్పందన - ఆరు కోట్ల 40 లక్షలతో బిటి రోడ్ మంజూరు

రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఎంపిపి నారాయణరెడ్డి

వార్త
మోక్షంలేని కూడేరు మరుట్ల సర్వీస్ రోడ్

ముందే వార్తలో ప్రచురితమైన కథనం

కూడేరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార

మండల పరిధిలోని కూడేరు మరుట్ల సర్వీస్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై ందని ఈ యొక్క రోడ్డు దుస్థితి గురించి 2023వ సంవ త్సరం నవంబర్ 8 తారీఖున వార్త దినపత్రికలో మోక్షం లేని కూడేరు మరుట్ల సర్వీస్ రోడ్ అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. వార్తపై అధికారులకు సమాచారం అంద డంతో వెంటనే కాంట్రాక్ట్ టెండర్లను ఆహ్వానించడం జరిగింది. అప్పట్లో 5 కోట్ల 10 లక్షల రోడ్డు మంజూరు కాక అంచనా వ్యయం తక్కువ ఉండడంతో కాంట్రాక్ట్ ఎవరు ముందుకు రావడంతో ఆ రోడ్డు అలాగే నత్తనడకన సాగుతూ వచ్చింది. ఈ యొ క్క రోడ్డు దుస్థితి రోజురోజుకు క్షీణి స్తూ ఉండడంతో ఈ యొక్క విషయాన్ని ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి స్థానిక ఎంపిపి నారాయణరెడ్డి తీసుకెళ్లారు. అందుకు విశ్వేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులతో చర్చించి రోడ్డు వ్యయం పెంచి ఆరు కోట్ల 40 లక్షలకు మంజూరు కావడంతో నేటితో ఈ యొక్క రోడ్డుకు మహర్ధశ పట్టనుంది. రోడ్డు ద్వారా రోజు కొన్ని వందల వాహనాలు అను నిత్యం వస్తు పోతూ ఉంటాయి.రోడ్డు మంజూరు కావడంతో అనునిత్యం ప్రయాణించే వాహనదారుల ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ యొక్క రోడ్డు గురించి పై అధికారుల దృష్టికి వెళ్లేలాచేసినటువంటి వార్త దినపత్రికకు ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలిదళిత ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు బుధవారం ఉదయం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య జనన, ఆయన అంచెలంచెలుగా ఎదిగిన తీరును కలెక్టర్ వివరించారు. 2008లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూనివర్శిటీకి, 2012లో దామోదరం సంజీవయ్య లా యూనివర్శిటీగా పేరు మార్చినట్లు తెలియజేశారు. మొట్టమొదట వృద్ధాప్య పింఛన్ ప